అవినీతి, ఆశ్రితపక్షపాతం, మతతత్వానికి తలపడినట్లు తన మంత్రివర్గంపై వచ్చిన ఆరోపణలను రుజువుపరుచనిచ్చట్లయితే తాను రాజీనామా చేస్తానని శ్రీ అర్స్ బిజాపూర్‌లో అన్నారు ఒకవేళ చర్యాపూర్వకంగా నియమించినట్లయితే ఈ ఆరోపణలను రుజువుపరుస్తానని శ్రీ దేవగౌడ ముఖ్యమంత్రికి బహిరంగంగా లేఖరాసారు ఆరోపణలు రుజువుకానట్లయితే "రాజకీయ సన్యాసం" స్వీకరిస్తానని శ్రీ దేవగౌడ సవాల్ చేశారు.

ఈ విషయంపై సభలో చర్చజరపాలని ప్రతిపక్ష సభ్యులు పట్టుబట్టారు దీనికి స్పీకర్ అనుమతించకపోవడంతో రజిగొణ ధ్వనులు బయలుదేరి సభను రెండుసార్లు వాయిదా వేయడానికి దారితీసినది.

విశ్వవిద్యాలయంముందు బొంబాయి విద్యార్థుల ప్రదర్శనలు

బొంబాయి, సెప్టెంబర్ 1 (పి. టి ఐ.)

బొంబాయి విశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్ శ్రీ టి.కె తోపే అధ్యక్షతన ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సమావేశం జరుగుతున్న హాలు ముందు విద్యార్థులు నిన్న ధర్నా జరిపారు

1973-74 విద్యాసంవత్సరంలో కొన్ని డిగ్రీ పరీక్షల పేపర్లు దిద్దడంలో జరిగిన అక్రమాలు, ఇతర అవినీతికర వర్తనల గురించి దర్యాప్తు జరిపించాలని కోరుతూ విద్యార్థులు ధర్నా జరిపారు.

ఆ తర్వాత వైస్ చాన్సలర్ బయటికి వచ్చి తొమ్మిదిమంది విద్యార్థులతో కూడిన ప్రతినిధి వర్గాన్ని చర్చలకు ఆహ్వానించారు

టుంగుటూరు యువజన కాంగ్రెస్ కమిటీ

భువనగిరి, సెప్టెంబర్ 1

టుంగుటూరు గ్రామంలో మాజీసర్పంచ్ శ్రీ వై వెంకటనర్సయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో యువజన కాంగ్రెస్ కమిటి ఎర్పాటయింది

ఎన్. వెంకటేశ్వరరావు అధ్యక్షులు పద్మారెడ్డి ఉపాధ్యక్షుడు. వై. కొండయ్య ప్రధాన కార్యదర్శి, వి. రామనర్సయ్య సహాయ కార్యదర్శి, ఎన్. సత్యనారాయణ కోశాధిపతి ఎస్ హసన్‌గోరి వై లక్ష్మీనారాయణ కన్వీనర్లు, ఎ. రామ్‌రెడ్డి, వై బాలరాజు, కె వెంకటరెడ్డి, ఎస్. కె. జాని మియాం సభ్యులుగా ఎన్నికయ్యారు

మరో మాజీ సర్పంచ్ శ్రీ కట్టా లింగారెడ్డి కూడా ఈ సమావేశంలో ప్రసంగించారు.

అట్లాంటిక్ కూటమిలో కోనసాగాలని గ్రీస్ నిర్ణయం

ఏథెన్స్, సెప్టెంబర్ 1 (ఎ. ఎన్. పి)

అట్లాంటిక్ కూటమిలో గ్రీస్ సభ్యత్వం కొనసాగించాలని అయితే నాటో సైనిక వ్యవస్థనుండి స్వతంత్రంగా వ్యవహరించాలని నిర్ణయించుకున్నదని ఏథెన్స్‌లో అభిజ్ఞ వర్గాలవారు చెప్పారు.

కార్యాచరణపథకానికి ప్రపంచ జనాభా మహాసభ ఆమోదం

బుఖారెస్ట్, సెప్టెంబర్ 1
రాయిటర్

జనాభా పెరుగుదల సమస్యల పరిష్కారానికి ఉద్దేశించిన కార్యాచరణ పథకాన్ని ప్రపంచ దేశాల మహాసభ ఆమోదించింది.

ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యాన ఇక్కడి జరిగిన మహాసభ చివరిరోజు సమావేశంలో వోటింగ్ లేకుండా పథకాన్ని ఆమోదించింది తీవ్ర వాదోపవాదాలద్వారా రూపొందించిన రాజకీయాన్నాన్ని ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభలో పవేశపెట్టవలసి ఉన్నది

తీర్మానం ఆమోదం తదుపరి పతినిధులు తమ ప్రభుత్వ అభిప్రాయాలను వివరిస్తూ మాట్లాడారు.

తామ వ్యతిరేకంగా వోటువేయకపోయినా, ఈ తీర్మానం, సభలో కుదిరిన ఏకీభావానికి అనుగుణంగా లేదుఅని బాలికన్ ప్రతినిధి బిషప్ ఎండ్వర్డ్ గాగ్నన్ అన్నారు. కుటుంబ నియంత్రణకు పాధాన్యం ఇవ్వలేదని ఆయన అన్నారు

ఈ మహాసభలో ఆసీన దేశాల నవ వైతన్యం, సమన్వయ వ్యక్తమయినాయని చైనా ప్రతినిధి హువాంగ్ అన్నారు

వర్తమాన దేశాల ప్రస్తుత దుస్థితికి భారీ కులన వలస వాదులు, నయావలసవాదులు ప్రత్యేకించి అగ్రరాజ్యాలవారు దోషులుగా నిలిచారని ఆయన అన్నారు మహాసభ పథకాన్ని చైనా ఆమోదించింది అయినా నిరుద్యోగం, దారిద్ర్యం శుచ్యాభ గురించి లగినంతగా దానిలో వివరించలేదని ఆయన అన్నారు. వర్తమాన దేశాలలో జనాభా పెరుగుదలపై పరిమితులను ఈ మహాసభ నిరేశించడం అక్రమ కోత్యమని ఆయన అన్నారు

జపాన్ ప్రతినిధి మహాసభ తీర్మానాన్ని పశంసిస్తూ మానవాళి భవితవ్యానికి ఈ పథకం ఎంతో ముఖ్యమైనదని అన్నారు. అయితే సమస్య అక్షరం పాధాన్యాన్ని గుర్తించలేదనీ, ఇచ్చాలు అస్పష్టంగా ఉన్నాయనీ ఆయన అన్నారు.

బీహార్ నాయకత్వంలో మార్పు తగదనే అధిష్ఠానవర్గ నిర్ణయం

బలిరామ్‌భగత్ ప్రకటన

పాట్నా, సెప్టెంబర్ 1 (పిటిఐ)

బీహార్‌కు సంబంధించిన అన్ని అంశాలనూ కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు పరిశీలించినదనీ, అసలు రాష్ట్రంలో మున్నెన్నడూ లేనంతటి తీవ్ర సంక్షుభితస్థితి నెలకొన్న సమయంలో నాయకత్వంమార్పు పనికి ఉండరాదని బోర్డు నిర్ణయించినదని కేంద్ర మాజీమంత్రి శ్రీ బలిరామ్ భగత్ నిన్న ఇక్కడ చెప్పారు.

నాయకునిగా తమ భగత్ ను ఎంపిక చేస్తున్నారాఅని పత్రికా విలేకరులగోష్ఠిలో ప్రశ్నించగా, అటువంటి ఊహలు వాస్తవమనలేకపోవని ఆయన సమాధాన మిచ్చారు.

ఎం. ఎస్. సుబ్బులక్ష్మికి మెగసెసే అవార్డు

మనిలా, సెప్టెంబర్ 1 (రాయిటర్)

సుప్రసిద్ధ గాయని కర్ణాటక సంగీత విద్వాంసురాలు శ్రీమతి ఎం. ఎస్ సుబ్బులక్ష్మి ఆమె చేసిన ప్రజాసేవను పురస్కరించుకొని 1974 సంవత్సరం మెగసెసే అవార్డు లభించింది. ఆమె వయస్సు 58 సంవత్సరాలు.

అవార్డు ప్రదానం చేయడానికి కారణాలను వివరించిన పత్రికా సంపాదకీయంలో "భక్తి గీతాలను అత్యంత మధురంగా గానం చేసినందుకు, కొన్ని దశాబ్దాలుగా భారత దేశంలో పెక్కు ప్రజాసేవా కార్యక్రమాలకు ఉదారంగా అండ దేకూర్చినందుకు" ఈ అవార్డు ప్రదానం చేస్తున్నట్లు చెప్పారు

అవార్డుగా లభించిన పదివేల డాలర్ల సొమ్మును భారత దేశంలో మూడు ప్రజా పేలా సంస్థలకు విభాగంగ ఇవ్వనున్నట్లు ఆమె నేడు ఇక్కడ ఈ అవార్డును స్వీకరించిన పిదపనే విలేకరులకు ఆమె తన సంతోషంగలో గాంధీ, నెహ్రూ, రాజాజీలను గురించి ప్రస్తావించి వారికి శ్రద్ధాంజలి ఘటించారు

కేంద్ర సిబ్బందికి కార్ల కొనుగోలుకై రుణం నిలిపివేత

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు మోటారు బాహనాలు కొనుక్కోవడానికి ప్రభుత్వం ఇకనుండి ఋణ జారీ మంజూరు చెయ్యదు. ఇందుకు సంబంధించి జారీఅయిన ఉత్తరువులు ఆగస్టు 17వ తేదీనుండి అమలులోకి వచ్చినట్లు లాభిత అయినట్లుంది ఒకవేళ ఋణాలు ఇప్పటికే మంజూరుఅయినా నీమ్మ, ఇంకనీయకుండా ఉన్న సందర్భాలలో రూపాయ ఈ నిబంధన వర్తింపచేస్తారు. ఇలా చెయ్యడం వల్ల ప్రభుత్వానికి ఏటా రెండు కోట్ల రూపాయల అదా అవుతుంది.

బల్గేరియాతో సహకార ఒప్పందం

న్యూఢిల్లీ సెప్టెంబర్ 1

ఆహారం సరుకులనే పరిశ్రమలకూ వ్యవసాయరంగానికి చెందిన ముగురు నిపుణులతోకూడిన భారత ప్రతినిధివర్గ బల్గేరియా సందర్శనకి రెండు వారాలపాటు జరిపిన సంప్రదింపులఫలితంగా బల్గేరియా భారత ప్రభుత్వాల మధ్య కుదిరిన ఒప్పందంపై ఈ నెల 27వ తేదీన సోఫియాలో సంతకాలు జరిగాయి. కోళపరిశ్రమ తోటల పెంపకంవంటి రంగాలలో సాంకేతిక సహాయం పొందడానికి దాదాపుగా పిండి రసం నిలువచెయ్యడం, దాదాపుగా తయారీ ఆహారం సరుకు చెయ్యడానికి, వ్యవసాయరంగం హాతిపదికగా ఉండే పరిశ్రమలు సాపించడానికి అవసరమైన యంత్రాలు, యంత్రసాధనాలు దిగుమతి చేసుకోడానికి ఈ ఒప్పందం మూలంగా వీలుకలుగుతుంది

7వ తేదీన ప్రధాని మద్రాసు రాక

మద్రాసు, సెప్టెంబర్ 1 (పిటిఐ)

రెండు రోజుల పర్యటనకై సెప్టెంబర్ 7వ తేదీనాడు ప్రధాని ఇందిరాగాంధీ ఇక్కడికి వస్తున్నారు.

ప్రధానికి స్వాగతం చెప్పడానికై విమానాశ్రయం నుండి నగరంలోకి 60 అర్చీలు నెలకొల్పుతున్నట్లు, లేమిళనాడు కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ వి రామయ్య విలేకరులతో అన్నారు. ఆ రోజు మధ్యాహ్నం కాంగ్రెస్‌కార్యకర్తల సమావేశంలో ప్రధాని పసంగిస్తారు

ఆ రోజు సాయంత్రం మెరీనా బీచ్‌లో గాంధీ విగ్రహ సమీపాన బహిరంగసభలో ప్రధాని ప్రసంగిస్తారు. మరుసటి రోజు కంచీపురం వెళ్ళి కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శంకరాచార్యను ప్రధాని దర్శిస్తారు

5న టీచర్ల నిరసన ఉద్యమం

హైదరాబాద్, సెప్టెంబర్ 1

సెప్టెంబర్ ఐదవతేదీని కోర్కెల పోరాట దినంగా జరుపుకోవాలని రాష్ట్ర టీచర్ల సంఘం నగరశాఖ అధ్యక్షుడు శ్రీ ఎస్. సత్యనారాయణ ముదిరాజ్, కార్యదర్శి శ్రీరామకోటేశ్వరరావు ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు

టీచర్ల న్యాయమైన కోర్కెలపట్ల ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యానికి నిరసనగా సెప్టెంబర్ 5వతేదీన ఈ రకమైన ఉద్యమాన్ని నిర్వహించ తలపెట్టినట్లువారు పేర్కొన్నారు

అరోజు ప్రభుత్వం అధ్వర్యంలో జరిగే ఉత్సవాలను బహిష్కరించాలనీ, టీచర్లందరు నలుప్పుడేలను ధరించాలనీ తెలియజేశారు.

సికింద్రాబాద్ కుట్రకేసు 12వ తేదీకి వాయిదా

చీకటికొట్టులో నిర్బంధించినట్టు నిందితుల ఫిర్యాదు

(ఆంధ్రభూమి ప్రతినిధి
సికిందరాబాద్, సెప్టెంబర్ 1

సికిందరాబాద్ కుట్రకేసును నగరమేజిస్ట్రేట్ నిన్న తిరిగి వచ్చేనెల 12వ తేదీకి వాయిదా వేసారు.

ఇటీవలనే అరెస్టయిన నిందితులు శ్రీ ముక్కా సుబ్బారెడ్డి శ్రీ కిడియాల రావు వేంద్రరావు తమను జైలులో చీకటికొట్టులో నిర్బంధించడం పట్ల ఆక్షేపణ తెలుపుతూ తమను ఇతర నిందితులున్న సాధారణ బారుకు పంపాలని కోరారు ఈ ఇద్దరి ఫిర్యాదు విచారణ సోమవారం నాటికి వాయిదా వేసారు

జైలు అధికారులు తమను ఇబ్బందిపెడుతున్నారని మరో ఇద్దరు నిందితులు శ్రీ ఎం టి ఖాన్ పి వరవరరావులిఖితపూర్వకంగా ఫిర్యాదుచేసారు జైలునుండి తీసుకొనివచ్చిన తడవాత కోర్టులో హాజరు పర్చేముందు కూడా తమదుస్తులను సోదాచేసి చూస్తున్నారని ఫిర్యాదు చేసారు

శ్రీపరిపాటి వెంకటేశ్వరు శ్రీ రాచకొండ విశ్వనాథశాస్త్రి నిందితుల తరపున వాదించారు పాసిక్యూటర్ శ్రీ వి. సత్యనారాయణరావు హాజరైనారు

నిందితులకు బార్జిషీట్ ప్రతులను వేయడం అందజేసారు

ప్రపంచ దేశాల ప్రగతి పరస్పరా ధారితం

లూధియానాలో ప్రధాని ప్రకటన

లూధియానా సెప్టెంబర్ 1 పిటిఐ

ఏదేశమైనా అది ఎంతటి గొప్పగైనా ఒంటరిగా ఉండి ప్రగతి సాధించలేదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ పేర్కొన్నారు

రెండుకోటిరూపాయల అర్పులో ఏర్పరచిన పాల కర్మాగారానికి శ్రీమతి గాంధీ పౌర భోత్సవం చేస్తూ పతి దేశానికి పగతి సాధనకై ఇతర దేశంతో ఎదోక అవసరం ఉండి తీరుతుందని ప్రస్తుత ప్రపంచంలో అన్ని దేశాలు పరస్పర ఆధారితాలని ఇతర దేశం నుండి సహాయ ఆశ చదంలో తప్పులేదని ఆ దేశం తన ప్రజల సంక్షేమానికి భంగం కలుగని విధంగా తోడ్పడవచ్చని భారతదేశం బిడదయినప్పటికి పూర్తి అభివృద్ధి చెందిఉండక పోయినప్పటికి తన నుండి సహాయాన్ని ఆపేక్షించే దేశాలకు అది తోడ్పడుతున్నదని తెలిపారు

ఇక్కడ ఏర్పరచిన పాల కర్మాగానికి ఫినాండ్ యునిసెఫ్ ద్వారా నాలుగు లక్షల ఏబదినేం డాలర్ల సహాయాన్ని అందించిందని యునిసెఫ్ పాంతీయ డైరెక్టర్ జాన్ గిక్ పసంగిస్తూ యునిసెఫ్ సహాయంతో భారత దేశంలో ఏర్పరచబడిన పాల కర్మాగారాలలో ఇది పదమూడవదని తెలిపారు.

భారతదేశం పాడిపరిశ్రమ అభివృద్ధిలో తగిన అభివృద్ధిని సాధించిందని యునిసెఫ్ సహాయం ఇతరులు కేవలం ఇదే ఈ రంగంలో పగతిసాధించగలరని ఆయన అన్నారు.

నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడుగా వెంకటేశం నియామకంపట్ల హర్షం

హైదరాబాద్, సెప్టెంబర్ 1

మాజీ మేయర్ శ్రీ ఎస్. ఆర్. వెంకటేశం నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడుగా నియమితులై నందుకు ఐ ఎన్. టి యు సి రాష్ట్రశాఖ కోశాధికారి శ్రీ ఎస్ బి సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెంటరీ శ్రీ ఎస్ ఆర్. మల్లేశ్ తమ హర్షక పకటించారు

పనుకబడిన తరగతుల అభ్యర్థిని ఎంపిక చేసినందుకువారు, ఐ ఎన్.టి.యు సి. రాష్ట్రశాఖ పక్షాన పధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీకి, ఎ. ఐ సి. సి. అధ్యక్షుడు శ్రీ శంకర్‌దయాళ్‌శర్మకు, ఎ పి సి సి అధ్యక్షుడు శ్రీ వీరమాదనేని వెంకటనారాయణకు కృతజ్ఞతలు చెప్పారు.

కాశ్మీర్ ప్రతిపత్తి మార్పు చేస్తే నిరసన ఉద్యమానికి జనసంఘ నిర్ణయం

కాశ్మీర్, సెప్టెంబర్ 1 (పిటిఐ)

జమ్మూ కాశ్మీర్‌కు ప్రస్తుతంకల పతిపత్తి నివరయం ఏ మాత్రం తగ్గినా నిరసన ఉద్యమం ప్రారంభిస్తామని జనసంఘం నిర్ణయం గైకొన్నది జనసంఘం కార్యదర్శి శ్రీ జె పి. మాథుర్ నేడిక్కడ విలేకరులతో అన్నారు.

షేక్ అబ్దుల్లాతో కేంద్ర ప్రభుత్వం జరుపుతున్న చర్చల సరళిని తమ పార్టీ నాయకత్వం గమనిస్తున్నదని ఈ చర్చల ఫలితంగా కాశ్మీర్ ప్రస్తుత ప్రతిపత్తిని ఏ మాత్రం మార్చినా తమ పార్టీ నిరసన ఉద్యమం నిర్వహించ గలదని ఆయన అన్నారు

ఆందోళనోద్యమం పారంభించడానికి సిద్ధం కావలసిందిగా కాశ్మీర్‌లో తమ పార్టీ శాఖను ఆదేశించామని ఆయన పేర్కొన్నారు

ఈనెల 11నుంచి 15దాకా హైదరాబాద్‌లో తమ పార్టీ నిర్వహించ నున్న అధ్యయన శిబిరంలో శ్రీ జయ ప్రకాశ్ నారాయణ పసంగిస్తారనీ, 15 సంవత్సరాల క్రితం తమ పార్టీ లక్నోలో నిర్వహించే శిబిరంలో స్వర్గీయ రామమనోహర్ లోహియా పసంగించారనీ ఆయన అన్నారు

పార్టీ కార్యవర్గ సమావేశంలో ఈ నెల 11 నుండి హైదరాబాద్‌లో జరుగుతుంది ఆ సమావేశంలో దేశంలోని రాజకీయ ఆరిక పరిస్థితిని చర్చిస్తారు

విదేశీ గుర్తులుకల 14 కిలోల బంగారం ప్రభుత్వ స్వాధీనం

బొంబాయి, సెప్టెంబర్ 1 (పిటిఐ)

ఇరవేల పష్టబడిన బిటిష్ ముద్రలు కల 14 కిలోల బంగారంఇటుక పభుత్వానికి సంక్రమిస్తుంది

సింధీ వితంతువు ఆమెసవతికొడుకు ఇటీని సోదాచేసినప్పుడు దొరికినఅపారమైన సంపదలో ఈ బంగారం ఇటుక ఉన్నది

విదేశీగుర్తులకల బంగారం పట్టుబడినప్పుడు న్యాయవిచారణ తతంగమే అవసరం లేదనీ, అది పభుత్వానికే దొరుతుందనీ బంగారం కంట్రోలు అధికారులు తెలిపారు

ఆ సోదా సందర్భంలో మొత్తం 40 కిలోల బంగారం, 16 లక్షల రూపాయల నగదు పట్టుబడినాయి 14 కిలోల బంగారం ఇటుక ఖరీదు ఆరులక్షల రూపాయలకు పైగా ఉంటుంది

తమసంబంధం అదాయం వివరాలు తెలుపనందుకై ఆ తల్లిగారుకుటుంబానికి పెద్ద ఎత్తున జరిమానా విధించవచ్చు.

ప్రభుత్వ ధాన్యవ్యాపార కార్పొరేషన్ సిబ్బంది సమ్మె నివారణ

బొంబాయి, సెప్టెంబర్ 1 (పిటిఐ)

ఇక్కడి రేవు గిడ్డంగులలో పనిచేసే ప్రభుత్వ ధాన్యవ్యాపార కార్పొరేషన్‌కు చెందిన 6000 మంది పనివారి సమ్మెను పరిష్కారం ద్వారా నివారించడం జరిగింది

ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ

అటవీఉత్పత్తి అమ్మకము

అటవీ మండలము బాగలనగర్‌కు చెందిన కలప వంట చెరకు కోపులు మరియు స్వచ్ఛస్తంభన ప్రదేశముల ఉత్పన్నము అటవీ విభాగాధికారి బాగలనగర్ గారిదే లేక వారి అధికారములు కొందిన యితర అధికారులచే బహిరంగమైన వేలములో తేదీ 6-9-1974 మరియు 7-9-1974 ఉదయము 11.00 గంటలకు మంచిర్యాల వేల విక్రయశాలలో వేలములో విక్రయించబడును. సవిస్తార వేల విక్రయ నిబంధనలు అటవీ విభాగాధికారి బాగలనగర్ గారిచే సంప్రదించ వచ్చును.

సం. కె రామకృష్ణ
ఇందార్జి అటవీ విభాగాధికారి
బాగలనగర్

DIPR & T 498/74

వ్యవసాయ, పారిశ్రామిక రంగాలకు అణుశక్తి ప్రయోజనంపై ప్రదర్శన

జూబిలీహాలులో మంత్రి జనిరెడ్డి ప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, సెప్టెంబర్ 1

పరిశ్రమల మంత్రి శ్రీ పి జనిరెడ్డి నిన్న ఇక్కడ జూబిలీహాలులో అణుశక్తి ప్రదర్శనకు పారంభోత్సవం జరిపారు అణుశక్తిశాఖ రాష్ట్ర ప్రభుత్వం ఇ సి. ఐ.ఎల్ సంస్థ సహాయ సహకారాలతో ఈ ప్రదర్శనను ఏర్పాటుచేసింది.

శ్రీ జనిరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ మన దేశం అణుశక్తి రంగంలో అనేక విజయాలు సాధించినదని అభివృద్ధి కృషిలో అణుశక్తిని ప్రయోజనకరంగా ఉపయోగించడంలో మాత్రం మనదేశానికి విశిష్టతలభించని అన్నారు

అణుశక్తిని వ్యవసాయం పరిశ్రమలు, వైద్యరంగాలలో విజయవంతంగా ఉపయోగించవచ్చునని అయన అన్నారు గత మే 18న మనదేశం జరిపిన అణుశక్తి పాటవ పరీక్షను మొదట విమర్శించిన దేశాలు ఆ తరువాత పరిస్థితిని అర్థంచేసుకొని సహకారాన్ని అందించాలని కోరినట్లు అని చెప్పారు

అణుశక్తి సంబంధించి జరిగిన ఉత్తరువులు ఆగస్టు 17వ తేదీనుండి అమలులోకి వచ్చినట్లు లాభిత అయినట్లుంది ఒకవేళ ఋణాలు ఇప్పటికే మంజూరుఅయినా నీమ్మ, ఇంకనీయకుండా ఉన్న సందర్భాలలో రూపాయ ఈ నిబంధన వర్తింపచేస్తారు. ఇలా చెయ్యడం వల్ల ప్రభుత్వానికి ఏటా రెండు కోట్ల రూపాయల అదా అవుతుంది.

అణుశక్తి రంగంలో ఇ సి.ఐ.ఎల్ జనరల్ మేనేజరు శ్రీ ఎస్. ఆర్. విజయకర్ అతిథులకు స్వాగతం చెప్పారు.

ఎస్ ఎస్ సి హైదరాబాదు విభాగం పాలక్ష్య ఇంజనీరు శ్రీ హెచ్.సి. కిడియార్ అయితకి పనిచేసే తీరు తన్నులను వివరించారు శ్రీ ఆర్ సి మిత్తల్ వందన సమర్పణ చేశారు

ప్రదర్శన వేటినుండి సెప్టెంబర్ 8 వరకు ఉదయం 10గం.ల నుండి 1గంట వరకూ సాయంత్రం 4గంటలనుండి 8గం.ల వరకూ తెరచిఉంటుంది.

బీహార్‌లో ఉద్యమం తీవ్రతరం చేయడానికి నిర్ణయం

పాట్నా, సెప్టెంబర్ 1 పి.టి.ఐ.

పభుత్వానికి సంబంధించిన అన్ని కార్యాలయాలను సంపూర్ణపరచడానికై ఉద్యమాన్ని వచ్చే అక్టోబర్ 2నుండి తీవ్రతరం చేయాలని వివిధ రాజకీయపార్టీలు విద్యార్థి సంఘాల సమితి పతినిధుల సంయుక్త సమావేశం నిర్ణయంగైకొన్నది శ్రీ జయ ప్రకాశ్ నారాయణ్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఈ ఉద్యమం సాంఘిక సమ్మె, బంచిబాయికాట్, కర్నా మొదలైన రూపాలలో ఉంటుంది.

హిందీ మాట్లాడని రాష్ట్రాలనుండి హిందీలో పోస్ట్-మెట్రిక్ అభ్యసిస్తున్న విద్యార్థులకు 1974-75 స

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము
సాంకేతిక విద్యాశాఖ

1974-75 సంవత్సరానికి రాష్ట్రంలో నున్నట్టి సాంకేతిక పాఠశాలలలో అడ్మిషను

ప్రకటన

శ్రీ సీతారామరాజు, హైదరాబాద్-500038, మారేడ్పల్లిలోగల టెక్నికల్ పాఠశాలలో మరియు గవర్నమెంట్ పాలిటెక్నిక్, పెద్దాబాద్-500028, వరంగల్-506007, నిజామాబాద్-503001, మహబూబ్‌నగర్-509001, విశాఖపట్నం-530007, కాకినాడ-533002, విజయవాడ-520008, నెల్లూరు-524002, తిరుపతి-517501, పొదలూరు-516360 మరియు అనంతపూర్-515002 అనుబంధించబడిన టెక్నికల్ పాఠశాలలో 3 సంవత్సరాల పర్టిఫికేట్ కోర్సులో అడ్మిషన్‌కి అర్హులగు అభ్యర్థులనుండి నిర్దిష్టపారంలో దరఖాస్తులు కోరబడుతున్నవి.

I పాలిటెక్నిక్ పాఠశాలలు మరియు సాంకేతిక పాఠశాలలలో విద్యుత్ సంబంధిత సివిలు లేదా కళాశాలలు లేదా జూనియర్ టెక్నికల్ స్కూలు సర్టిఫికేట్ పరీక్షను ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఎన్నికైన పక్షాన లేకుండగనే పాలిటెక్నిక్‌లలో ఎల్ సి.ఇ., లేదా ఎల్ ఇ ఇ లేదా ఎల్.ఎం.ఇ లలో అడ్మిషన్ అనుమతింపబడును.

II ఎ అడ్మిషన్‌కు విద్యాయోగ్యతలు:-

ఇంగ్లీషుతో పాటు iii ఫారం లేదా పాత viii క్లాస్ లేదా పాత viii సాంకేతిక లేదా కొత్త vii కాన్‌లో ఉత్తీర్ణత లేదా రాష్ట్రంలో పి.ఒ.కేవనల్ స్కిలింగ్ సెంటర్లలో మూడు సంవత్సరాల కోర్సులో ఉత్తీర్ణత.

బి. వయో యోగ్యత.

అభ్యర్థులు 1-7-1974 న తేదినాటికి 18 మరియు 17 సంవత్సరాల మధ్య వుండాలి. ఉన్నత వయోపరిమితి షెడ్యూల్డు కులాలు మరియు షెడ్యూల్డు తెగలకు అభ్యర్థులకు సంబంధించి 3 సంవత్సరాలు; వెనుకబడిన తరగతులకు చెందిన అభ్యర్థి విషయంలో 1 సంవత్సరము సడలింపు గలదు.

IV రిజర్వేషనులు

(ఎ) స్థానిక అభ్యర్థులు:-

ప్రతి టెక్నికల్ స్కూలులోను 'లభ్యమయ్యే సీట్లలో' ఎనభై శాతం, అంతకు పూర్వపు స్థానిక పాంతానికి సంబంధించి స్థానిక అభ్యర్థులకు రిజర్వు చేయబడినవి.

గమనిక:- పంన్న వున్నట్టి 'స్థానిక ప్రాంతానికి సంబంధించి' 'స్థానిక అభ్యర్థులు' ఎవరు అర్హులో వగైరా వివరాలకు సంబంధించి ఈడబ్లిమెంట్ వారిచే రాష్ట్ర మరియు గోవర్నమెంట్ పాలిటెక్నిక్‌లలో అడ్మిషన్‌కి అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరుతూ వారి చేయబడిన ప్రకటనలో చూడవచ్చును.

బి. బలహీన వర్గాలకు, వగైరాలకు రిజర్వేషను:-

I 'లభ్యమయ్యే సీట్ల'లో 18% షెడ్యూల్డు కులాలు మరియు షెడ్యూల్డు జాతులకు చెందిన అభ్యర్థులకు రిజర్వు చేయబడినవి.

II 'లభ్యమయ్యే సీట్ల'లో 25% వెనుకబడిన తరగతులకు చెందిన అభ్యర్థులకు రిజర్వు చేయబడినవి.

III 'లభ్యమయ్యే సీట్ల'లో 1% భౌతికంగా వికలాంగులైన అభ్యర్థులకు రిజర్వు చేయబడినవి.

IV 'లభ్యమయ్యే సీట్ల'లో 5% ఆంధ్ర ప్రదేశ్‌లో నివసించే, బోర్డు సెక్యూరిటీ పోర్సెస్ సభ్యులతోసహా ఎక్స్ సర్వీస్‌మెన్ మరియు ఆర్మ్‌డ్ పర్సనల్ పిల్లలకు రిజర్వు చేయబడినవి.

V టెక్నికల్ హైస్కూల్స్‌లో అడ్మిట్ చేసుకోబడే విద్యార్థులనుండి ఎట్టి ట్యూషన్ ఫీజు వసూలు చేయబడదు. ఏమైనప్పటికీ వారు పేర్కొన్నట్టి స్పెషల్ ఫీజ్, కాషన్ డిపాజిట్ వగైరాలు చెల్లించాల్సి వుంటుంది. విద్యార్థుల సంఖ్యలో సగం మందికి వారి తెలివి యోగ్యతనుబట్టి మొదటి మరియు రెండవ సంవత్సరం తరగతులలో నెలకు రు. 20/-ల వంతున, మూడవ సంవత్సరంలో నెలకు రు. 30/-ల వంతున స్టయిపండ్ చెల్లించబడును.

(VI) ఎ) దరఖాస్తు ఫారాలను ఉచితంగా సంబంధించిన సంస్థల ప్రిన్సిపాల్స్ నుండి పొందవచ్చును. దరఖాస్తుఫారాన్ని పంపే ప్రతి రిజిస్టర్డ్ పోస్టు కవరు పైన పోస్టులు అంటించిన 28 × 10 సెం.మీ. పొడవుల స్వంత చిరునామాగల కవరును పంపవలెను.

బి) ఒక అభ్యర్థి టెక్నికల్ కోర్సులలో ఎన్నిటికోసం అప్లయిచేసి దరఖాస్తు చేయవచ్చును. అయితే ప్రిన్సిపాల్స్ టెక్నికల్ హైస్కూల్స్‌కు విడి దరఖాస్తులను అయా ప్రిన్సిపాల్స్‌కు అందచేయాలి. సూచించిన టెక్నికల్ స్కూలునుండి వేరొకదానికి దరఖాస్తులు ట్రాన్స్‌ఫర్ చేయబడవు.

సి) జతపరిచిన ఇతర వివరాలు, అభ్యర్థుల సంబంధించిన ప్రిన్సిపాల్స్‌కు సమర్పించవచ్చును.

(డి) అన్నివిధాలా సంతృప్తంగా పూర్తి చేసిన దరఖాస్తులు సంబంధించిన టెక్నికల్ స్కూల్ ప్రిన్సిపాల్స్‌కు 20-8-1974 న లేదా లోగా చేరునట్లు పంపాలి.

రిజిస్ట్రార్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్,
ఆంధ్ర ప్రదేశ్, హైదరాబాద్.
పబ్లిసిటీ కూడ,
హైదరాబాద్.

DIPRAI: 4957/74

సమైక్య భారత నిర్మాత సర్దార్ పటేల్

శతజయంత్యుత్సవ జాతీయ సంఘ సమావేశంలో ప్రధాని జోహార్లు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1

సర్దార్ పటేల్ శతజయంతి ఉత్సవాల నిర్వహణకు సంబంధించిన వివరాలను రూపొందించేందుకు నియమింపబడిన జాతీయ సంఘం ప్రథమ సమావేశం ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ అధ్యక్షతన నేడిక్కడ జరిగింది.

ప్రధానమంత్రి తమ ప్రారంభ ఉపన్యాసంలో 19వ శతాబ్దంలో ఎంతో మంది మహనీయులు జన్మించారనీ, ఈ మధ్య సంవత్సరాలలో ఎంతో మంది ప్రఖ్యాత వ్యక్తులు శతజయంతి ఉత్సవాలనుకుంటున్నారనీ, వారందరిలో సర్దార్ వల్లభాయ్ పటేల్ అత్యంత ప్రముఖులనీ అన్నారు. ఇటీవలి కాలంలో ఆయన జీవితం, కృషి గురించి ఎక్కువ అధ్యయనం జరిగిందనీ, ఆయన ఆదర్శాలు, ఆశయాలు ఇప్పుడు మరింత ప్రాముఖ్యతను సంతరించుకున్నాయనీ, ఆయన ఆదర్శాలు, ఆశయాలు ఆచరణలో పెట్టడానికి ప్రజలు ఎంతగానో కృషి చేయవలసి వుందనీ ఆమె అన్నారు.

దేశాన్ని ఏకీకృతం చేసిన మహనీయుడిగా, దేశ స్వాతంత్ర్యానికి స్థిరత్వాన్ని చేకూర్చిన వ్యక్తిగా సర్దార్ పటేల్‌ను వర్ణించడం ఎంతో సమంజసం అని శ్రీమతి గాంధీ అన్నారు. మామూలు ఉత్సవాలతో పాటు సామాన్య ప్రజలకు లాభదాయకమైన కార్యక్రమాలు, లేదా ఒక స్మారకాన్ని నిర్మించే కార్యక్రమం రూపొందించబడగలదనే అభిప్రాయాన్ని ప్రధాని వ్యక్తం చేశారు.

సర్దార్ పటేల్ శతజయంతి ఉత్సవాలు 1974 అక్టోబర్ 31వ తేదీనుండి 1975 అక్టోబర్ 31వ తేదీ వరకు ఒక సంవత్సరం పాటు జరపాలని సమావేశంలో నూచించబడింది.

కార్యక్రమాన్ని వివరంగా రూపొందించేందుకై కేంద్ర పథకం 8 మంది సభ్యులు కలిగిన బృందాన్ని నియమించింది. కేంద్ర మంత్రులు శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ (అధ్యక్షులు), శ్రీమతి సుభద్రా జోషి, (కార్యదర్శి), శ్రీ ఎ. సి. గుప్తా, శ్రీ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకర్ రే, పార్లమెంట్ సభ్యులు శ్రీ మొరార్జీ దేశాయి, కుమారి మణిబెన్ పటేల్, శ్రీ వి. శంకర్ ఈ బృందంలో సభ్యులు.

ఫిలిప్పీన్స్ గ్రామంపై తిరుగుబాటు దారుల దాడిలో 50మంది మృతి

మనిలా, సెప్టెంబర్ 1

ఫిలిప్పీన్స్ దక్షిణ పాంతంలోని గ్రామంపై ముస్లిమ్ తిరుగుబాటు దారు దాడిలో 50 మంది మరణించారు. మరి కొందరు గాయపడ్డారు.

సుమారు 150 మంది తిరుగుబాటు దారులు గ్రామంపై దాడిజరిపి దేశీయులను విసిరారు.

షాద్‌నగర్‌లో ముఖ్యమంత్రికిస్వాగతం

షాద్‌నగర్, సెప్టెంబర్ 1

ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు గత నెల 31వ తేదీన ఆదిత్యరెడ్డిగారితో ఇక్కడికి వచ్చినప్పుడు స్థానిక ప్రజలు ఆయనకు ఘన స్వాగతమిచ్చారు.

పట్టణ పౌరసమితి అధ్యక్షుడు శ్రీ అమర్‌నాథ్‌రెడ్డి కాసేపు మాట్లాడుతూ శ్రీ జగన్నాథరావు తదితరులు ముఖ్యమంత్రిని పూలమాలలతో ముంచేశారు.

మూర్ఛను ముందుగా తెలిపే సాధనం

న్యూయార్క్, సెప్టెంబర్ 1

మూర్ఛరోగంతో ఉన్న వ్యక్తి ఎప్పుడో ఎక్కడో మూర్ఛపడుతుంటుంది. ఇక్కడికి పారిపోవాలని అదుపుకోడానికి ఎవరూ ఉండనిస్థితిలో కూడా మూర్ఛ రావచ్చు.

ఇప్పుడిదుకొక పరికరాన్ని అమెరికాలో రూపొందించారు. దీనిలో అమిరే ఈ చిన్న సాధనం మూర్ఛరాబోయే ముందు అలారం మోగుతుంది. దానితో రోగి మేలుకుని మిగిలిపోకుండా సేఫ్‌గా మిగిలి మూర్ఛ రాబోతున్నదని గుర్తు ఇటువంటి అలియటంవల్ల త్వరగా వ్యక్తిగతపరమైన మూర్ఛరాకుండానో ఒక వేళ వచ్చినా అంతతీవ్రంగా రాకుండానో చేయడానికి చికిత్సచేయించుకోవచ్చు.

ఈ పరికరం ఆరాకిలో గాముంటుంది. ఉంటుంది. అమెరికా పశారోగ్యశాఖ వారు దీనిని తయారు చేయించారు. దీనికి రెండుచిన్న ఎలెక్ట్రోడు ఉంటాయి. వీటిని రోగికణతలకు రెండువైపులా ఆతికిస్తారు. ఈ సాధనం ఆతికి పొక్కు జేబులో ఉంచుతారు. దీనితో దీనికి ఉన్న ఎలెక్ట్రోడ్లకు కలిపుతారు. మూర్ఛరోగ మెదుడునరాల మామూలు విద్యుత్ లో పనిచేసే దాని కి. మూర్ఛలాయే ముందు నిచ్చేమార్పుకి మధ్యతేడానుబట్టి ఈ ఎలెక్ట్రానిక్ సాధనం పనిచేస్తుంది

ప్రకాశంజిల్లా అడవిలో లారీ బోల్తాపడగా ఇద్దరి మృతి

హైదరాబాద్, సెప్టెంబర్ 1 (పి.టి.ఐ)

ప్రకాశంజిల్లా ఆడవులనుండి కలప తీసుకు వస్తున్న లారీఒకటి గత గురువారం నాడు గుండ బ్రహ్మేశ్వరం దగ్గర మెట్ట రోడ్డుపై తలకిందులుకాగా, లారీలోఉన్న ఇద్దరు వ్యక్తులు మృతిచెందినట్లు ఇక్కడికి అందిన అధికార సమాచారంవల్ల తెలుస్తున్నది.

లోకదళంలో విలీనం ఆలోచన లేదన్న కరుణానిధి ప్రకటన

కోయంబత్తూరు, సెప్టెంబర్ 1 (పి.టి.ఐ)

డి. ఎమ్. కె. కు భారతీయ లోక్‌దళ్‌లో విలీనానికి ఆలోచనలు చేయడంలేదనితమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి అన్నారు.

కాంగ్రెస్‌కు పత్యామ్నాయపార్టీ ఏర్పడాలనే ప్రయత్నాలను తాము బలపరుస్తామనీ ఐతే, అందులోకాం డి. ఎమ్. కె. కు భారతీయలోక్‌దళ్‌లో విలీనం చేయవలసిన అవసరంలేదనీ ఆయన అన్నారు.

తమళనాడు ప్రయోజనాలను కాపాడటానికి డి. ఎమ్. కె. ఏర్పడిందనని ఆయన అన్నారు.

షాద్‌నగర్ హోటళ్ళ యజమానుల సంఘం

షాద్‌నగర్, సెప్టెంబర్ 1

షాద్‌నగర్ హోటళ్ళ యజమానుల సంఘం కార్యవర్గానికి ఈ క్రింది వారు ఎన్నికయ్యారు.

అధ్యక్షుడు శ్రీ పి. బాలాయజ్ఞుడు, ఉపాధ్యక్షుడు శ్రీ జి. ఎల్. వెంకటనారాయణ, కార్యదర్శి శ్రీ మహమ్మద్, సంయుక్త కార్యదర్శి శ్రీ శంకర్, కోశాధికారి శ్రీ మహ్మద్ జహంగీర్ ఖాన్ సహాయ కోశాధికారి శ్రీ ఎ. పి. కరుణాకరన్.

విదేశాలకు వెళ్ళే వైద్యశాఖాధికారుల కోసం కొత్తవిధానం

హైదరాబాద్, సెప్టెంబర్

వైద్యశాఖాధికారులు ఉన్నత విద్యాభ్యాసానికి విదేశాలకు వెళ్ళడానికి సెలవుమంజూరు చేసే విషయంలో పరిస్థితి ఇప్పటినుండి కొత్త విధానాన్ని అనుసరించనుంది.

ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను కూడా ప్రభుత్వం జారీచేసింది.

అధికారులు సెలవుకోసం పెట్టుకొనే దరఖాస్తులలో వివరాలను సరైన పద్ధతిలో పోనట్లయితే సెలవు మంజూరు చేయడంలో ఆలస్యం అవుతుందనే అనవసరంగా కాలాన్ని వెచ్చించడానికి ప్రభుత్వం ఈ కొత్త విధానాన్ని రూపొందించినట్టు.

విదేశాలకు వెళ్ళే అధికారులు తిరిగి వచ్చిన తరువాత వారు పొందిన విద్యా, ఉద్యోగ వివరాలతోపాటు విదేశాలలో వారు ఉన్నత విద్యాభ్యాసానికి సంబంధించిన అంశాలను కూడా పేర్కొనవలసి ఉంటుంది.

సెలవును మంజూరుచేసే విషయంలో ఒక క్రమమైన పద్ధతిని అనుసరించడానికి, వైద్యశాఖాధికారులు విదేశాలకు వెళ్ళినతరువాత, వారికి అక్కడ ఇబ్బందులు లేకుండా చేయడానికే ప్రభుత్వం ఈవిధంగా నిర్ణయించింది.

కిరోసిన్ అక్రమ వ్యాపారస్థులపై చర్యలు గైకొనాలని విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక విలేకరి)

విశాఖపట్టణం, సెప్టెంబర్ 1

విశాఖపట్టణం వినియోగదారుల సంఘం సభ్యులు జిల్లాపౌరసరఫరాల అధికారి శ్రీ ఎమ్. కె. టి. మీరాను, సరఫరాల విభాగం అధికారి శ్రీ ఎస్. వి. ఎస్. రావు లను కలిసి కిరోసిన్‌ను అక్రమపద్ధతిన విక్రయిస్తున్న వ్యాపారస్థులపై కఠిన చర్యలుగైకొనాలని విజ్ఞప్తిచేశారు.

కిరోసిన్ కంట్రోలుధర లీటరుఒక్కంటికి ఒకరూపాయి మూడుపైసలు కాగా కొందరు డీలర్లుధాన్ని నిల్వచేసి రూపాయి 40పైసలు చొప్పున విక్రయిస్తున్నారని వీరు పిర్యాదుచేశారు.

విద్యుచ్ఛక్తి సిబ్బంది ఉద్యమంపై వ్యాఖ్య

హైదరాబాద్, సెప్టెంబర్ 1

నేడు జీతాలను నిలాకరించడానికి విద్యుచ్ఛక్తి ఉద్యోగులు తీసుకొన్న నిర్ణయం కార్మిక సత్వంబంధాలకు దోహదం చేయకపోగా సమస్యలని రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు వ్యాఖ్యానించింది.

విద్యుచ్ఛక్తి సిబ్బంది కోర్కెలు ఇంతవరకూ నెరవేరని పరిస్థితులు ప్రస్తుతం ఉద్యోగులు సమస్యలు పరిష్కరించుకొని రాష్ట్ర విద్యుచ్ఛక్తి సిబ్బంది జీతాలను నిలాకరించారు.

రిజర్వుబ్యాంకి సిబ్బంది వేతనాల నిరాకరణ

హైదరాబాద్, సెప్టెంబర్

పెరిగిన కరువుభత్యం, ఇంటి అద్దె అలవెన్సులలో సవరణ పట్టుకున్నందుకు నిరసనగా స్థానిక రిజర్వుబ్యాంకు ఉద్యోగులు విధ్య తమ వేతనాల్ని నిలాకరించారు అఖిల భారత రిజర్వుబ్యాంకు సిబ్బంది సంఘం పిలుపుపై వేతనాల నిలాకరించి తమ నిరసన తెలియజేసినందుకు స్థానిక సిబ్బంది సంఘ శాఖ కార్యదర్శి శ్రీ పి. కృష్ణారెడ్డి అభినందనలు తెలియజేశారు

దేశీయ దరఖాస్తులు సంబంధించిన టెక్నికల్ స్కూల్ ప్రిన్సిపాల్స్‌కు 20-8-1974 న లేదా లోగా చేరునట్లు పంపాలి

రిజిస్ట్రార్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్,
ఆంధ్ర ప్రదేశ్, హైదరాబాద్.
పబ్లిసిటీ కూడ,
హైదరాబాద్.

కలకత్తా వద్ద నేత్రా వాణిజ్యమండలం ఏర్పాటు

కేంద్ర మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1

ఈ వేళ లోక్‌సభలో శ్రీ ఎ. కె. ఎస్ ఇసాక్ మరి కొందరు ఇతర సభ్యులు అడిగిన ఒక ప్రశ్నకు లిఖితంగా సమాధానం ఇస్తూ వాణిజ్యశాఖ ఉప మంత్రి శ్రీ ఎస్ జాన్ కలకత్తా మహానగరంలో డమ్‌డమ్‌కు సమీపంలో ఒక స్వేచ్ఛావాణిజ్య మండలం ఏర్పాటుకు సంబంధించినవివరాలు ఇప్పుడు రూపొందిస్తున్నారని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం కలిపినందనే భారత ప్రభుత్వ వాణిజ్య మంత్రిత్వశాఖకు ఈ ప్రతిపాదన తెలియచేసిందనీ ఈ ప్రాజెక్టు నివేదిక 1978 ఏప్రిల్‌లో అందజేయబడిందనీ తెలియచేశారు. డమ్‌డమ్ సమీప లో 400 ఎకరాల విస్తీర్ణంలో పాంతంలో ఈ స్వేచ్ఛావాణిజ్య మండలం ఏర్పాటు చేయాలని ఉద్దేశిస్తున్నారు. ఎగుమతి నిమిత్తం సియిఎస్‌సిలో (మరికలు పడని తెలంగాణా మెదుసూ ఉండే ఉక్కు) ఉక్కు పాతలు, కప్పులు మొదలైనవి, నేత పనిముట్లు చిన్న సరుకులు, నిర్మాణాలకుపనికి వచ్చే ఇనుప సామగ్రులు, పదునుచేసిన లోప తుల్లిన దుస్తులు, వైజ్ఞానిక శాస్త్ర రంగంలోనూ, పరిశోధనాశాలలోనూ ఉపయోగించే సాధన సామగ్రులు ఇక్కడి తయారు చేస్తారు. 1974 జూన్‌లో నిషిద్ధ మందు తత్వశాస్త్రాల పరిశీలనలోతోడుదన్న బృందం ఒకటి కలకత్తా నగర పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం దీనిని రూపొందించింది.

ఖమ్మం కళాపరిషత్తు అధ్వర్యాన నాటికల పోటీలు

ఖమ్మం, సెప్టెంబర్ 1

ఖమ్మంలో రాష్ట్రస్థాయి నాటికలో పోటీలను జరుపనున్నట్టు ఖమ్మం కళాపరిషత్తు పక్షాన కార్యదర్శి శ్రీ సి. వి. కె. దేశ్‌పాండే ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ పోటీలు జనవరి 6వ తేదీ నుండి 11వ తేదీ వరకు జరుగుతాయి.

పోటీలో పాల్గొనే గరిష్ఠ సంఖ్య నాటికలు పంపుకోవలసిన తెలియ జేశారు.

వ్యవసాయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్

ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ పదవీ బాధ్యతలను నేడు డాక్టర్ పి. కృష్ణారావు స్వీకరించారు. ఆయన ప్రస్తుతం ఆ స్థానంలో ఉన్న ఎం ఆర్ పాయి ఆరోగ్యశాఖ కార్యదర్శిగా నియమితులైనారు.

డాక్టర్ కృష్ణారావు ఇప్పటివరకు ఎపి దేవ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా పని చేశారు.

తెనాలి పారిశ్రామిక శిక్షణాసంస్థ కమిటీ నక్కుడుగా బి. పుల్లయ్య

తెనాలి, సెప్టెంబర్ 1 (పి.టి.ఐ)

భారతీయ విద్యాపీఠపు సంయుక్త కార్యదర్శి, రెడ్ క్రాసుసంస్థ మాజీ ఉపాధ్యక్షుడు శ్రీ బి. జేవర్లి పుల్లయ్యను రాష్ట్ర ప్రభుత్వం సాంకేతిక పారిశ్రామిక శిక్షణాసంస్థ సెలక్షన్ కమిటీకి అధికార నక్కుడిగా నామినేట్ చేసింది.

ఆయన ఈ పదవిలో రెండేళ్ళవరకు ఉంటారు.

సైనిక వైద్యదళంలో కమిషన్ ఉద్యోగాలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1

విద్యార్థి పట్టభద్రులకు సైనిక వైద్యదళంలో వివిధ శాఖల్లో స్వల్పకాలిక కమిషను మంజూరు చేయబడుతాయి

సైనిక వైద్యదళ ఎంపికసంఘం నిర్వహించే లిఖిత పరీక్షలు వైద్య పరిజ్ఞానానికి సంబంధించి) మౌఖిక పరీక్షల ఆధారంగా కమిషను మంజూరు చేయబడతాయి. అర్హులైన కమిషన మంజూరుకై అభ్యర్థుల వయస్సు 1974 డిసెంబర్ 31వ తేదీనాటికి వైద్యశాస్త్ర పట్టభద్రుల విషయంలో 30 సంవత్సరాలు. పోస్టు గాడ్యుయేట్ విషయంలో 31 సంవత్సరాలు.

పోస్టు గాడ్యుయేట్ డిప్లొమా లేదా డిగ్రీల వైద్యశాస్త్ర పట్టభద్రుల విషయంలో 32 సంవత్సరాలు మించరాదు. న్యూఢిల్లీలోని సైనికదళ వైద్యసేవల డైరెక్టర్ జనరల్ దరఖాస్తులు 1974, నవంబర్ 30వ తేదీనాటికి అందాలి.

అర్హతగల కమిషన్ అభ్యర్థుల వయస్సు 1975 డిసెంబర్ 31వ తేదీనాటికి 45 సంవత్సరాలు మించరాదు దరఖాస్తులు చేరవలసిన చివరతేదీ ఏప్రిల్ 15 1975.

ఎంపికైన వైద్యులు కెప్టెన్ హోదాలో నెలకు రూ. 1060/- వేతనం పొందవచ్చును మూడవవేతన సంఘం నివేదికపై నిర్ణయం తీసుకొన్న తదనంతర వేతనం ఇంకా పెరిగే అవకాశాలు ఉన్నాయి.

అత్యవసర నరకుల చట్టంక్రింద రాజమండ్రి న్యాయవ్యాది అరెస్టు

రాజమండ్రి, సెప్టెంబర్ 1 (పి.టి.ఐ)

అవసర వస్తువుల చట్టంక్రింద స్థానిక న్యాయవాది పి. ఎస్. వెంకటరామయ్యను ఇటీవల పోలీసులు అరెస్టు చేశారు. ఆ తర్వాత ఆయనను అదనపు మున్సిఫ్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా జుడిషియల్ రిమాండు విధించారు.

రాజమండ్రి సబ్ కలెక్టర్ ఆదేశంపై పశ్చిమ గోదావరి జిల్లాలో ఉన్న శ్రీనివాస సత్యనారాయణ ఇన్ కంపెనీ నుండి వెంకటరామయ్య బియ్యం కార్డులు బలవంతంగా లాగుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కార్డులతో మరి బియ్యపువిని చెబుతూ ఆయన కార్డులతో దాసికున్న సేరుమందు గల షాపు ప్రక్కన మార్చినట్లు

మలేసియాకు రాష్ట్రపతి, ప్రధాని అభినందన సందేశాలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1

మలేసియా జాతీయ దినోత్సవం సందర్భంగా మలేసియా రాజప్రతినిధి శ్రీ యాంగ్ డి పర్తువాన్ అగంగకు రాష్ట్రపతి శ్రీ వరాహగిరి అలి ఆశాభ్యుదయ మలేసియా ప్రధాని శ్రీ టి. ఎ. అబ్దుల్ రజాక్ మరియు మలేసియా ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ అభినందన సందేశాలు పంపారు.

రాష్ట్రపతిగారు దేశం మలేసియా జాతీయ దినోత్సవం సందర్భంగా మీకూ, మీ ప్రజలకూ, మీ ప్రభుత్వానికి, మీ ప్రజలకూ నా తరఫునా, భారత ప్రభుత్వం తరఫునా భారత ప్రజల తరఫునా హృదయ పూర్వక అభినందనలు, శుభాకాంక్షలు మీకు ఆయురారోగ్య సౌఖ్య సంపదలు చేకూరాలనీ మీ ప్రజల ప్రగతి పథంలో సకల సౌభాగ్యాలతో వర్ధిల్లాలనీ నా హార్దిక ఆకాంక్ష.

ప్రధాని సందేశం: "మలేసియా జాతీయ దినోత్సవం సందర్భంగా మీకూ, మీ ప్రభుత్వానికి మీ ప్రజలకూ నా తరఫునా భారత ప్రభుత్వం తరఫునా భారత ప్రజల తరఫునా హృదయ పూర్వక అభినందనలు, శుభాకాంక్షలు మీకు ఆయురారోగ్య సౌఖ్య సంపదలు చేకూరాలనీ మీ ప్రజల ప్రగతి పథంలో సకల సౌభాగ్యాలతో వర్ధిల్లాలనీ నా హార్దిక ఆకాంక్ష."

పదవీ విరమణ చేయబోతున్న ఇరువురు దేశాల మధ్య సత్సంబంధాలు పెంపొందించడానికి ఎనలేని కృషి చేసారు. ఇరువురు ప్రధానులు పరస్పరం సందేశాలు పంపుకోవడం ఆనవాయితీ. ఈ సారి ఇరువురు ప్రధానులు పరస్పరం సందేశాలు పంపుకోవడం ఆనవాయితీ. ఈ సారి ఇరువురు ప్రధానులు పరస్పరం సందేశాలు పంపుకోవడం ఆనవాయితీ.

పారిశ్రామిక ఉత్పత్తి స్థాయి పెంపుదల

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1

ఈ సంవత్సరం మార్చి నెలలో దేశంలో జరిగిన పారిశ్రామిక ఉత్పత్తిస్థాయి 1972 మార్చి నెలతో పోల్చినప్పుడు 1.1 శాతం పెరిగింది అయితే 1973 మార్చి నెలతో పోల్చినప్పుడు 0.5 శాతం తగ్గింది. ఈ కాలంలోని కేంద్ర గణాంక శాఖల వ్యవస్థకు వెలువడిన పారిశ్రామిక గణాంక ప్రచురణల విభాగం వారు ఈ వివరాలు తెలియజేశారు.

పారిశ్రామిక ఉత్పత్తి సూచి (1960 సంవత్సరాన్ని ప్రాతిపదికగా తీసుకొన్నట్లయితే ఈ సంవత్సరం ఫిబ్రవరి నెలలో 195.8 పాయింటు, మార్చి నెలలో 210.2 పాయింటు ఈ సంవత్సరం మార్చి నెల సూచి 1972 మార్చి నెల సూచితో పోల్చినప్పుడు 8.2పాయింటు పెరిగింది 1973 మార్చి నెలతో పోల్చినప్పుడు 1.1 పాయింటు తగ్గింది.

హిందూమహాసముద్రంలో సైనికస్థావరాలు లేవని సోవియట్ వాదన

మాస్కో, సెప్టెంబర్ 1 (ఎ.పి.పి)

హిందూమహాసముద్రంలో తమకు సైనిక స్థావరాలు లేవని సోవియట్ ప్రభుత్వం పేర్కొంటుంది.

హిందూమహాసముద్రమండలంలో పాశ్చాత్య మూడు రాష్ట్రాలున్నాయని ఇటీవలి అధ్యక్షుడు పోర్టు విలేకరుల సోవియట్ పత్రికలంటాయి.

ఇందులేమీ లాభిరియాదేశిక ఆమెరికా నౌకాదళ స్థావరం నిర్మాణం సమర్థనీయమే నని ఇటీవలి అధ్యక్షుడు వాదించారు.

అయితే ప్రభుత్వపరిశీలన ప్రజాసంబంధుల నుండి లభించిన తప్పుడు సమాచారంవల్ల ఆపోహలకు తావిస్తుందని, హిందూమహాసముద్ర ప్రాంతంలో రష్యాకు ఒక్క సైనికస్థావరమైనాలేదనీ లాన్‌బాల్టిస్థస్థ్ర

మనదేశంలో సోయుధ కవచ శకట నిర్మాణం

రాయపూర్, సెప్టెంబరు 1 (పి.టి.ఐ)

ఇక్కడికి సమీపంలో సాయుధ కవచ శకటాలు నిర్మించే ఒక కర్మాగారాన్ని త్వరలో నెలకొల్పనున్నట్లు రక్షణ శాఖ సహాయమంత్రి శ్రీ పి. సి. సేఠ్ ఇక్కడ పత్రికలకు తెలిపారు. శకటాన్ని మొదట్లో మనదేశంలోనే తయారుచేస్తారనీ ఇదివరకు మనం కూలింగ్ సిస్టం వాసిన్ మొదలైన భాగాలని మన పరిశ్రమలు తయారు చేయలేక అమితం దిగుమతి చేసుకోవలసి వచ్చేదనీ ఆయన అన్నారు. కొందరు విదేశీ నిపుణులు కూడా అన్నిటినీ పరీక్షించి చూసి వారి సిఫారసు భారతీయ సైన్యం విజయవంతంగా ఎంపిక చేసి చూసింది.

నారాయణఖేడ్ సమితిలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారుల పర్యటన

నారాయణఖేడ్, సెప్టెంబర్

నారాయణఖేడ్ సమితి పాంతంలో మంజూరు అవసరాలను పరిశీలించే నిమిత్తం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారుల బృందం ఒకటి జిల్లాలో ఇక్కడికి వచ్చింది.

ఈ బృందంలో శ్రీయుత శ్రీ ఎస్. పరీలను, ఎ. ఇ. ఓ. బాల ప్రసాదు కలిసి సమితిలో పర్యటించే పంచాయతీలలోనూ మరి కొన్ని అంశాలను గూర్చి తెలుసుకొన్నారు.

ఈ బృందం వచ్చినట్లే వ్యవసాయానికి ఇబ్బందులు అక్కడి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ఏర్పాటు చేస్తారని తెలుస్తున్నది.

Printed by M. S. Parthasarathi, R.S. [illegible] Publication [illegible] Hyderabad [illegible] Telephone [illegible] Hyderabad [illegible] Telegrams [illegible] Hyderabad [illegible] Publisher [illegible] Hyderabad [illegible] Publication [illegible] Hyderabad [illegible]

తంతి, తపాలా మండలం రెండుశాఖలుగా విభజన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 1

ఆంధ్ర ప్రదేశ్ తంతితపాలా మండలం కార్యాలయాన్ని తంతి విభాగం తపాలా విభాగంగా విభజిస్తున్నారు.

తపాలా విభాగానికి పోస్టుమాస్టర్ జనరల్ మేనేజరు అధిపతిగా వ్యవహరిస్తారు.

తంతి విభాగాన్ని టెలికమ్యూనికేషన్స్ విభాగమని వ్యవహరిస్తారు దీనికి ప్రత్యేకం ఒక జనరల్ మేనేజర్ ఉంటారు

హైదరాబాద్ టెలిఫోన్ డిస్ట్రిక్టుకు మంచి చరిత్ర ఉన్న జనరల్ మేనేజర్ స్థానే నెల్లూరు టెలి మేనేజర్ ఉంటారు హైదరాబాద్ టెలిఫోన్ డిస్ట్రిక్టుకూడా టెలికమ్యూనికేషన్స్ జనరల్ మేనేజర్ ఆజమాయిషీలో ఉంటుంది

పోస్టుమాస్టర్ జనరల్‌గా శ్రీ పి. ఎస్. రావుబాబారావు నియమితులైనారు.

టెలికమ్యూనికేషన్స్ జనరల్ మేనేజర్‌గా శ్రీ పి. కామేశ్వరరావు నియమితులైనారు

పూర